క్లుప్తంగా

మదర్ థెరీసా జీవితం ఆదర్శప్రాయం



మదర్ థెరీసా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డీటీ రమేష్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది

కొత్తవలస: మదర్ థెరీసా జీవితం ఆదర్శప్రాయమని డిప్యూటీ తహసీల్దార్ టి.రమేష్ అన్నారు. మదర్ థెరిసా వర్థంతి సందర్భంగా మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని ఆమె విగ్రహానికి కార్యాలయ సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె చేసిన సేవలను వివరించారు.

పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు పరిశీలన



మోడల్ స్కూల్‌ను పరిశీలిస్తున్న ఈఆర్‌ఓ వెంకటేశ్వరరావు

దత్తిరాజేరు: మండలంలోని షికారుగంజి మోడల్ పాఠశాలలో నూతనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు నియోజకవర్గ ఎన్నికల రిటరినింగ్ అధికారి(ఈఆర్‌ఓ) డి.వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఇదివరకు ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఉంది. ఈ కేంద్రం ఊరు మధ్యలో ఉండడంతో పోలింగ్ రోజు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామస్తుల కోరిక మేరకు మోడల్ స్కూల్‌లో పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు అవకాశాలను ఈఆర్‌ఓ పరిశీలించారు. మోడల్‌స్కూల్‌లో విద్యుత్, తాగునీరు, విశాలమైన గదులతో పాటు వాహనాల పార్కింగ్‌కు మైదానం కూడా ఉందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని చెప్పారు. ఈఆర్‌ఓ వెంట తహసీల్దార్ గురుమూర్తి, డీటీ రమేష్ తదితరులు ఉన్నారు.

సంఘాల ఆర్థికాభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న వెలుగు ఏసీ ఆదియ్య

గంట్యాడ: స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి గ్రామైక్య సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ ఆదియ్య కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామైక్య సంఘాల ప్రతినిధులకు ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై మంగళవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు ఇస్తున్న రుణాలను సభ్యులు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. సంఘాల ఆర్థిక కార్యకలాపాలు, బ్యాంకు ఖాతాలు, రికార్డుల నిర్వహణ, రుణాలు పొందే విధానం తదితర అంశాల శిక్షణ ఇచ్చారు. ఏపీఎం శ్రీనివాస్, సీసీలు చినబాబు, అచ్చింనాయుడు, ముత్యాలనాయుడు, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరంలో 'ఫ్యామిలీ డాక్టర్'



శిబిరంలో సేవలందిస్తున్న వైద్యాధికారి సుష్మ

బొండపల్లి(గజపతినగరం): మండల కేంద్రం గజపతినగరంలో మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుష్మ ఆధ్వర్యంలో మంగళవారం 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శిబిరం ఏర్పాటు చేసి ఓపీ (అవుట్ పేషెంట్) సేవలందించారు. 94 మందికి వైద్యాధికారి, సిబ్బంది వివిధ పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం గృహసందర్శన చేశారు. ఎంఎల్‌హెచ్‌పీ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు



కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

బొండపల్లి: దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో ప్రధాన అర్చకులు దూసి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఘనంగా జెడ్పీ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు

జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలను చీపురుపల్లి, గజపతినగరం, శృంగవరపుకోట నియోజకవర్గాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ, ఎంపీపీల కార్యాలయాల్లో కేక్‌లు కట్ చేశారు. మెగా వైద్య, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో పూజలు చేసి, ఆశ్రమాల్లో అనాథలకు, ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీతో పాటు పలు చోట్ల అన్నదానం చేశారు. చీపురుపల్లిలో 500 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. కొత్తవలసలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు ఆధ్వర్యంలో వాగ్దేవి కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం నెక్కల నాయుడు బాబు క్యాంప్ ఆఫీస్‌లో 500 మందికి చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తవలస : మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు,నెక్కల నాయుడుబాబు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు



కొత్తవలస: వాగ్దేవి కళాశాలలో రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, నెక్కల నాయుడుబాబు



వేపాడ: కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు



జామి: జామిలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



గుర్ల: పాలవలసలో నిర్వహించిన మెగా వైద్యశిబిరంలో సేవలందిస్తున్న డాక్టర్ రాజేష్



శృంగవరపుకోట: ఎస్.కోట దేవీ జంక్షన్‌లో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



శృంగవరపుకోట: ఎస్.కోటలో నిర్వహించిన వైద్య శిబిరం



కొత్తవలస: వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



చీపురుపల్లి: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ, జెడ్పీటీసీ శిరీష



గుర్ల: పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు



మెరకముడిదాం: కేక్ కట్ చేస్తున్న నాయకులు రమణరాజు, వేణుగోపాలరావు, విశ్వేశ్వరరావు, ప్రసాద్, నరేష్‌కుమార్



మెరకముడిదాం: ఎంపీడీఓ కార్యాలయంలో రక్తదాన శిబిరం



లక్కవరపుకోట: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, తదితరులు



చీపురుపల్లి: మెగా వైద్య శిబిరంలో సేవలందిస్తున్న వైద్యులు



చీపురుపల్లి: జెడ్పీ చైర్మన్ రాజకీయ ప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న చీపురుపల్లి మండల నాయకులు



కొత్తవలస: చైతన్య బధిరుల పాఠశాలలో అన్నదానం చేస్తున్న నాయుడుబాబు, నాయకులు



కొత్తవలస: ఫర్ ది పీపుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

నూతన పింఛన్ల పంపిణీ



జామి: పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

జామి: మండలంలో నూతనంగా 391 మందికి పింఛన్లు మంజూరు కాగా, లబ్ధిదారులకు స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో పింఛన్ డబ్బులను ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమపథకాలు అందిస్తోందని అన్నారు. ఒక్క పైసా అవినీతికి తావులేకుండా అర్హులకు పారదర్శకంగా పథకాలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఎంపీపీ సబ్బవరపు అరుణ, ఎంపీడీఓ ఎం.సతీష్, తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్ ,వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు,'వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచారక్ గుడివాడ రాజేశ్వరరావు, పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రేపు బొండపల్లిలో..

బొండపల్లి: మండలంలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య గురువారం పంపిణీ చేయనున్నారని ఎంపీపీ చల్లా చలంనాయుడు మంగళవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, లబ్ధిదారులతో పాటు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరుకావాలని కోరారు.

సచివాలయంలో తనిఖీలు



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రత్నం

మెరకముడిదాం: మండలంలోని సాతాంవలస గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ ఎం.రత్నం మంగళవారం తనిఖీలు నిర్వహించారు. సిబ్బంది హాజరు, ఇతర రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో ఆమె మాట్లాడుతూ రికార్డులన్నీ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లేటప్పుడు మూమెంట్ రిజిస్టర్‌లో వివరాలను నమోదు చేయాలని, అలా చేయకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఓటర్ల జాబితా పరిశీలనకు సహకరించాలి

బొండపల్లి(గజపతినగరం): గ్రామాల్లో ఓటర్ల జాబితాల పరిశీలనలో బీఎల్‌ఓలు, సిబ్బందికి రాజకీయ పార్టీల నాయకులు సహాయ సహకారాలు అందించాలని గజపతినగరం నియోజకవర్గం ఈఆర్‌ఓ డి.వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా తీసుకుని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సరిగా ఉన్నదీ లేనిదీ పరిశీలించాలని సూచించారు. తహసీల్దార్ అరుణకుమారి పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన ఈఆర్‌ఓ వెంకటేశ్వరరావు

ఉపాధ్యాయులే సమాజ దిశానిర్దేశకులు

సమాజానికి దిశా నిర్దేశం చేసేది ఉపాధ్యాయులేనని, విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు అన్నారు. భారతరత్న, భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణన్ చిత్రపటాలు, విగ్రహాలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్, విద్యావనరుల కేంద్రాల్లో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు సన్మానించారు. – సాక్షి నెట్‌వర్క్



కొత్తవలస: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు,నెక్కల నాయుడుబాబు



బొండపల్లి(గజపతినగరం): సాయిసిద్ధార్థ విద్యా సంస్థలో నిర్వహించిన రక్తదాన శిబిరం



వేపాడ: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు



దత్తిరాజేరు: కేజీబీవీలో నిర్వహించిన వేడుకల్లో మాట్లాడుతున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు



చీపురుపల్లిరూరల్: గరివిడి అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్ జాషువా జయప్రసాద్, అధ్యాపకులు



జామి: ఎంఈఓ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఉపాధ్యాయులతో ఎంఈఓ జయశ్రీ



వేపాడ: మోడల్ స్కూల్‌లో సర్వేపల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కొత్తవలస: కంటకాపల్లి హైస్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



గంట్యాడ: ఉత్తమ ఉపాధ్యాయలను సన్మానిస్తున్న ఎంపీపీ హైమావతి, జెడ్పీటీసీ నరసింహమూర్తి



చీపురుపల్లి: ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ శిరీష



కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రాధాకృష్ణన్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డీటీ రమేష్, సిబ్బంది



శృంగవరపుకోట: తెన్నుబొడ్డవర పాఠశాల ఉపాధ్యాయిని జగదీశ్వరిని సన్మానిస్తున్న ఎస్.కోట ఎస్‌జీబీ ఉద్యోగులు



చీపురుపల్లిరూరల్: గరివిడిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు



మెరకముడిదాం: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

వేపాడ: కుమ్మపల్లి గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గుబాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కాలిబాటలతో దోమపోటు నివారణ

గంట్యాడ: వరి పొలాల్లో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దోమపోటు తదితర తెగుళ్లను నివారించవచ్చని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎం.స్వాతి తెలిపారు. మండలంలోని రావివలస రైతు భరోసా కేంద్రంలో పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియాను అధిక మోతాదులో పంటకు వేయడం వల్ల తెగుళ్ల సోకే అవకాశం ఉందన్నారు. వరి నాట్లు వేసే ముందు దమ్ములో డీఏపీ వేయాలని, యూరియాను మూడు దఫాలుగా, పొటాష్ రెండు దఫాలుగా వేసుకోవాలన్నారు. రైతులు సొంతంగా విత్తనాలను తయారు చేసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్త తేజేశ్వరరావు, ఇన్‌చార్జి ఏడీఏ హరికృష్ణ, ఏఓ బూసే శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.